# మామూలు

ఎ.బి. సుందరరావు



*కాకీ పేంటులో వున్న మజా అది వేసినవారికి తెలియదులే!*

అర్ధరాత్రపుడు అంకమ్మకి శివాలెత్తినట్టు కుయ్యోమంటూ చిత్తపట్టిన చీడకుక్క మూడుకాళ్ళమీద లగెత్తుకొచ్చి నాల్గురోడ్ల జంక్షన్ లో నిల్చుని పుట్టి మునిగినట్టు రోతగా ఏడుస్తోంది.

సతీ సమేతంగా విచ్చేసినట్టు నాలుగు రోడ్లతోపాటుకూడా వచ్చిన నాలుగు మురిక్కాలవలూ జంక్షన్‌లో తారసపడి ఎటు పోవాలో తెలియక మరోదారిలేక రోడ్డున పడ్డాయి.

ఆకాశాన్ని పందిరిగా పేవ్‌మెంటుని పీసంగా, రొచ్చుల్లో జల్లిన డి. డి. టి తెల్లని చారలు నైరూప్య చిత్రకళా పద్ధతిలో ముత్యాలముగ్గుల్ని తోపిస్తూ ముక్కుపుటాలు బద్దలుకొట్టే దుర్గంధం గుప్పున వెదజల్లే నిశి రాత్రి వాతావరణంలో. రేపటి చింత ధరమపెబువులకీ - నచ్చిం తల్లులకీ వదిలేసి, గోనెపట్టాలు బిచాణాపరచి, చిరిగిపోయిన యూరియా పింత గుడ్డలు కప్పుకొని గుండెలు మీద చెయ్యేసుకొని నిద్దరోతున్న యాచకజనం —

పేరాల్లేకపోతేమానె కనీసం "క్లోజింగ్" "తగలకపోద్దా" అన్న ఆశతో రిక్షాలు పక్కకు పెట్టి "కిల్లీ బడ్డీకాడ" గుడ్డిదీపం వెలుగులో కలత నిద్రలో జోగుతున్న రిక్షావాళ్ళు.

## సిగరెట్

జీవితం సిగరెట్
గతాన్ని బూడిదలా రాల్చుతూ
వర్తమానాన్ని కాలుస్తూ
తృప్తిగా భవిష్యత్తులోకి
వెళ్ళుతుంటే
సిగరెట్ లెంగ్త్ తరుగుతుందే కాని-
పెరగదుగా!

—పి యస్. రవీంద్ర

కాలవల కర్దంగా నులకమంచాలేసుకొని దోమలబాధ పడలేక సతమతమవుతూ తమను తామే క్షణక్షణం చరుచుకొంటూ దగ్గుతూ, గొణుగుతూ తమ ఉనికిని తెలియజేస్తున్న ముసలీ, ముతకా.

అంతా ఒక్కసారి మేల్కొని ఆ ముదనష్టపు కుక్కను చీదరించుకుంటూ, కసిగా తమకు తోచిన రీతిలో శాపనార్థాలు పెడుతున్న సమయంలో దుర్గాలమ్మగుడి జంక్షన్ కి చేరుకున్నాను. నా అదృష్టం బాగుండి పొరపాటున చినవాల్తేరు వెళ్ళే సిటీబస్సు రాకపోతుందా అని ఆశగా ఎదురు చూస్తూ.

ఎదుటివారికష్టం తమకు పట్టకో - మరో ఆలోచన తట్టకో ఇంకోదారిలేకో, సదుపాయమనో ఖర్చులు కలిసొస్తాయనో, ఉద్యోగానికో - ఊరేలడానికో, కాలేజీలో సీటుకో - విలేజీలో బోరుకొట్టి, కె.జి హెచ్.లో ఆపరేషనుకో - కోర్టులో సెపరేషనుకో, రకరకాల ప్రత్యక్షగ్రహాలు బంధువుల రూపంలోనో, మిత్రత్వం పురస్కరించుకొనో వచ్చిపడుతుంటారు సిటీకి. దడదడమని కొట్టుకొనే గుండెల్ని అదిమిపట్టి అదుపులో పెట్టుకుంటూ, తమ చేతకానితనంవల్లో మరే అలసత్వంవల్లో తప్పని సరిగా యధాశక్తిగా వారికి స్వాగతం పలికి ఆవాహనం నుంచి విసర్జన వరకూ షోడశోపచారాలు చేసి, అంతవరకూ ఆదివారం ఆదిత్యుని పేర, సోమవారం శివుని పేరున, మంగళవారం మారుతీ పేర, గురువారం బాబాగారి పేరున, శనివారం వెంకన్న పేరున ఒంటిపూటలతో ఉపోషాల పేరుతో కడుపు కట్టుకున్న సామాన్య సంసారి తన పొదుపునంతా ఈ గరుడసేవలో కైంకర్యంచేసి మిగతా రోజులు ఎలా గడుస్తాయో అని ఎదురు చూడటం అత్తెసరు జీవితం గడిపే మధ్యతరగతి సంసారికి అనుభవైకవేద్యం.

వారంరోజులు జలగల్లా పీడించి గబ్బిలాల్లా చూరుపట్టి వేలాడిన బంధువులు ఏ కళనుంచో కరుణించి అంతటితో వదిలిపెట్టేరు. వారు వెళ్ళిపోతున్నారన్న సంబరం కొద్దీ బండిరావడానికి గంటముందే వారిని స్టేషనులో ఆయత్తపరచి, గంటన్నరలేటు అన్నమాట. విని ప్రయాణం ఎక్కడ వాయిదా పడుతుందో అన్న గుంజాటనతో ఎట్టకేలకు బండిరావడం, ఏ ఒక్కరూ ప్రమాదవశాత్తూ వుండిపోకుండా పేరు పేరున అందర్నీ కంపార్టుమెంటులో కుక్కి బండి కదిలి అవుటర్ దాటే వరకూ అప్రమత్తతగా కనిపెట్టుకుని వుండ "హమ్మయ్యా" అని ఊపిరి పీల్చి స్టేషను ఇవతల పడేసరికిగాని నా అవస్తేమిటో నాకు తెలిసింది కాదు.

రివ్వున వీచే రొజ్జగాలి గుండెల్లోంచీ ఒణుకు పుట్టిస్తోంది. పళ్ళు గిట్టకరుస్తున్నాయి. జేబులు తడిమి చూశాను. ఒకే ఒక అర్ధరూపాయి కాసుంది. టైము పావు తక్కువ పన్నెండయింది. తొందరగా నడిచి దుర్గాలమ్మ గుడి జంక్షన్ చేరితే ఏ సిటి బస్సైనా తగలకపోతుందా అన్న ఆశ. "సార్!" అన్న టాక్సీ వారించి, అడ్డుగా వచ్చిన "ఆటో"ను కాదని 'బాబూ రిచ్చా'ను నిర్లక్ష్యంచేసి గబగబా అడుగులేస్తూ దారిలో రహిమాన్ దుకాణంలో వేడి సింగిల్ చాయ్ చవిచూసి గుడ్డి దీపాల వెలుగులో ఎప్పటికీ వదలని దారిద్ర్యంలా వెన్నాడుతున్న నీడలతో నడక సాగించాను.


ఎక్కడ రైల్వే స్టేషను, ఎక్కడ చినవాల్తేరు. సముద్ర పొడ్డున ఆ మిన్నులు పడ్డచోటుకి నడక సాగించాలంటే ఈ చలిలో లంకమేత గోదావరీత సామెత. ఎంత అడ్డదారిని చేరదాం అన్నా కనీసం రెండామడల దూరం నడవాలి. అడ్డదారంట పోదాం అంటే దొంగల భయం నాకు లేక పోయినా పోలీసుల బెడద తప్పదు. అడుగడుగునా వారు వేసే సవాలక్ష యక్ష ప్రశ్నలకు సంజాయిషీ లిచ్చుకుంటూ పోయేసరికి తెల్లారిపోతుంది. చెప్పలేకపోతే ఆ రాత్రి కటకటాల వెనుక "అనుమానం" ఆసరాగా గడపాల్సి వస్తుంది. అంచాత అడ్డదారి ప్రశ్నలేదు. అదీకాకనూ టికీ తొంభయ్ పాళ్ళు సిటీబస్ దొరికే అవకాశం వుంది దుర్గాలమ్మ జంక్షన్ చేరదలిస్తే.

నడుస్తున్నకొద్దీ ఉప్పుటేరు నుంచి రొజ్జగాలికి తోడు భరించరానంత దుర్గంధం యమయాతన పెడుతోంది. ఊపిరి తియ్యడం భయం– మఫ్లర్ చెవులకీ, మెడకీ, తలకీ, నోటికీ కూడా బిగించాల్సి వచ్చింది.

కొబ్బరితోట క్రీనీడల్లో ఆకులూ, చెత్తా పోగుచేసి బేరం గురించి ఎదురు తెన్నులు చూస్తూ, మంటకి చలి కాగుతూ, కాంతి వెలుగులో, ద్వందార్థాల భాషతో తమ ఉనికిని తెల్పుతున్నారు కొబ్బరితోట భామలు. నా అలికిడికి అంతా బిలబిలమంటూ నా చుట్టూ ముసిరి నా వాటం చూసి గొణుక్కుంటూ తిరిగి మంటదగ్గరకు పోయారు నిరాశగా.

దుర్గాలమ్మ గుడి చేరేసరికి దూరంగా పన్నెండు గంటలు కొట్టిన శబ్దం వినవచ్చింది.

గుండెల్లోంచి వణికించే చలికి; కాళ్ళ పీకులకి కళ్ళు మూతలుపడే నిద్రకూ తట్టుకోలేక, ఏ(వయితే అయింది ఏ కిల్లీ బడ్డీ సిడనో నడుం వాల్చేద్దామన్న యావపట్టింది. సభ్యత-సంస్కారం నా స్తోమత(?) అడ్డురాగా జంక్షన్ లో వారగా చీకట్లో కాలవపక్క



నిల్చోక తప్పలేదు.దట్టంగా కురిసే మంచుకి కొబ్బరినూనె రాసిన నా తల కొయ్యల్లా తగిలింది పేరుకుపోయిన రెండు చేతుల్తో తల గోక్కొని మఫ్లరు తలకి బిగించాను. ముక్కంట నీరు. కళ్ళు మండటం ప్రారంభం. గీమంటూ రొద చేస్తూ దోమలు నా కాళ్ళని కరిచేస్తుంటే ఒక కాలుతో మరో కాలు రాస్తూ భరత నాట్యం చేస్తున్నాను. నా ఈ బుద్ధితక్కువ పనికి దోమల బాధకీ కలిపి లెంపలేసుకున్నట్టు మొహంమీదచరుచుకుంటున్నాను. దూరంగా లైట్లకాంతి కనిపించినపుడల్లా ఆశగా సిటీబస్ అనుకుని ఎదురు చూడటం. అదిరాకపోవడం. తిరిగి ఎదురు తెన్నులు.

పగలంతా ఇసకవేస్తే రాలని జనంతో. వాహనాల్తో కిటకిటలాడే దుర్గాలమ్మ జంక్షన్ ఈ నిశిరాత్రిలో నిర్జీవంగా. నిర్మానుష్యంగా వుంది. చీకటి వ్యాపారంకు అనుకూలం కాదనో. పురపాలక సంఘం వారి అలక్ష్యమో వీధి దీపాలు వెలగడం లేదు. జంక్షనంతా చీకట్లు తారాడుతున్నాయి. మురికి కాలవల్లో కప్పల బెకబెకలూ. ముసిలీ ముతకా దగ్గులూ. గుర్రులూ వుండుండి నిశ్శబ్దాన్ని ఛేదిస్తున్నాయి.

నిల్చొని నిల్చొని నడుం పడిపోయి. రాని సిటీబస్ గురించి ఇహ ఎదురు చూసే ఓపికలేక - పడికాపులుపడలేక మరో దారి లేక ఏ(వయితే అయింది నడకసాగిద్దామని నిశ్చయించాను లెఫ్ట్.. రై.. ట్..

"....అయ్యబాబోయ్.. సంపేసినాడు.. నానేంజేతును బాబోయ్........ రాచ్చసి నా కొడుకు.. రచ్చించండి బాబోయ్.. బుద్ది గడ్డితింది దేవుడోయ్...."

ఇంచుమించు అర్ధనగ్నంగా చిరిగిన లంగా. గుప్పెట్లోవోణి. ఒక భుజానికి వేలాడే జాకెట్టు. విడిపోయిన కొప్పు. మొర్రోమంటూ నాలుగు రోడ్ల జంక్షన్ లోకి విసురుగా వచ్చి గగ్గోలు మంటోంది. చీడకుక్క జడిసి తనజాగా ఆమెకు వదిలి కుయ్యోమంటూ మరో చోటికి లగెత్తింది.

•సావు• దొంగనంజా! నీకిదో యాపారం అయిపోనాది. నిద్దర చెడగొట్టినందుకు రిక్షా ముసిలాడు. చిరాగ్గా బూతులు లంకించుకున్నాడు.

"ఎయ్ నంజికానా! ఆగు మన్నగ్గిరా నీ నకరాలు డబ్బుచ్చుకున్నావా లేదా ? మందు పోయించానా లేదా? రూమ్కు రెంటిచ్చానా లేదా? చెప్పు నువ్వొప్పుకోకపోతే నీయమ్మ ఒప్పుకుంటాది. ఒప్పుకున్నావు వచ్చావు. మరి నాను సెప్పినట్టినుకోవాలా వద్దా.... ఒస్తావా రావా. రావూ. ఏ నాకొడుకు నిన్ను


(రు. 5000/- ఆకర్షణీయమైన బహుమతి గెలవండి)

నూతన సంవత్సరపు బంపర్ ఆఫర్ ఎంట్రీ ఫీజు లేదు.

బహుమతులు : వాచ్, కెమేరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఒక బహుమతి. కన్సొలేషన్ లేదా మూడవబహుమతి : అమెరికన్ డిజైన్ చీరె ధర రు. 120/-లో సగం ధరపై. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది ఒక ఎంట్రీ ఒక దారుఎంట్రీ మాత్రమే పంపాలి.

| | | |
|---|---|---|
| 5 | 10 | 3 |
| 4 | 6 | 8 |
| 9 | 2 | 7 |

నిబంధనలు : తెల్లకాగితముపై 3 నుండి 11 వరకుగల అంకెలను ఒకసారి మాత్రమే వాడి మొత్తం 21 వచ్చునట్లు అమర్చాలి. 2. ఫలితం ప్రకటించగానే బహుమతి గెలిచిన వారికి పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియ పర్చబడును. 3. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 4. మా కార్యాలయమునకు మొదటగా చేరిన సహాయమునకు 18 ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా రు. 101/- నగదు ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. వివాదములు ఆలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే. ఆఖరి పోస్టింగ్ తేదీ : 26-3-78

ATLAS TEXTILES (AJS-21) P. B. No. 95, ALIGARH-202001.



మార్గో సబ్బు

కేవలం చర్మాన్ని శుభ్రపరచటమే కాదు-దానికి క్రిమి సంహారక, ఏంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి.

యీ మధ్యనే ప్రచురించిన ఒక ప్రఖ్యాత పరిశోధనా కంద్రం యొక్క పరీక్షల ద్వారా యీ విషయంవెల్లడయింది.

ప్రకృతి యొక్క ప్రత్యేత కానుక నీమ్ ఆయిల్ [వేపనూనె]తో తయారు చేయబడింది మార్గో సబ్బు. మార్గో సబ్బు కేవలం చర్మాన్ని శుభ్రపరిచే 'టోయ్‌లెట్' సబ్బు మాత్రం కాదు. దీనిలో ప్రకృతి సిద్ధమైన మూలికలు,ఔషధ లక్షణాలు పూర్తిగా వున్నాయి

ఈ కారణం వల్ల మార్గో సబ్బు 1920 నుంచి నేటివరకు ఒకే విధంగా జనప్రియమైనది.

అన్నివయస్సుల వారికి — అన్ని కాలాలకు చర్మాన్ని ఆరోగ్యంగా, సౌందర్యంగా ఉంచటానికి ఒకే ఒక సబ్బు — మార్గో




IDL/MGN/1Te

WHEN NATURE FAILS

మరింత ఎత్తు పొడుగు కాగలరు

H New Super eight 2 నుండి 8 అం. వరకు పూచీ.

For Super Heightness

మీరు పొడుగు పెరగ దలుచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు స్త్రీలు పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popu--lar people I Phail (20 TABS) Rs. 7-50 advance By M. O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance

M/s London Commercial Cov
Beat No I, House No 3883X
Ambalacantt—133001 (N. I)
Correspond in English (A j w/2/78)

* కరెంటు కష్టం *

5 నిమిషములలో వెన్న తయారు!

నెలకు 5 పైసలు కరెంటు ఖర్చు!

మెయిన్ డీలర్లు:

సోనోవిజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

కొద్ది స్టాకు మాత్రం కలదు.

SUVARNA

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫల మైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

తెల్ల వెంట్రుకలు

కొగర్త కాదు, మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొంది యున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/- పోస్టేజి అదనం

MRITYUNJAY SUDHA
OWSHADHALAYA,
(A.J) (P.o) Katrisari (Gaya)

రచ్చిస్తాడో రమ్మను. ఐ స్ట్రీమే సవాల్.... నా యం ం నా పక్కనుంది నిన్నొదల్ని య్యాల....

పడుతూలేస్తూ విడిపోతున్న లుంగిని ఒక చేత్తో పట్టుకుని దాని చీరను గుప్పిట్లోకి తీసుకుని లాగుతున్నాడు.

ఒరాపాలేదా!.. నా సంగతి నీకు తెల్దు కావోలు — నేను దుశ్శాసనుడి అమ్మ మొగుణ్ని.. నువ్వేదో ధరమరాజు పెల్లాని వనుకుంటున్నావు కావోలు.. రమ్మను ఎవడొచ్చి నిన్ను రచ్చిత్తాడో.

రిక్షాల వాళ్ళూ ఆటోలవాళ్ళూ అందరూ వారిద్దరి చుట్టూ చేరారు దుశ్శాసనుడి మాటలకు వాళ్ళందరూ ఫెళ్ళున నవ్వుతున్నారు. దీనికి శాస్త్ర జరగాల్సిందే అంటూ అంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. కిచకిచ నవ్వుతున్నారు.

"ముండతగవు. ఎళ్లేనంజా! మాంచి నిద్దర పాడుచేసినావు. బేరం ఒప్పుకోనే పోవాల. ద ఋచ్చుకున్నప్పుడు లేదే. అప్పుడలాగా ఇప్పుడిలాగా నీకో ఆటయి పోనాది " తగు మని షెవరో తీర్పుచెప్పేడు.

"బాబోయ్! రచ్చించండి బాబోయ్. మీ పాదాలట్టుకుంటాను. నను సంపేత్తున్నాడీడు." సత్తువకొద్దీ పరుగు లంకించుకొని ఒక్క ఉరుకులో వచ్చి నా పాదాలు చుట్టుముటింది. రెండు చేతుల్తో భుజాలు కప్పుకుంటూ.

"బుద్ది గడ్డితింది బాబోయ్. మీ పాదాలట్టుకుంటాను రచ్చించండి" గగ్గోలుపెడుతోంది.

"ఈల్లందరూ తగుమనుసులు కారేటి? ఆ దెవడు? నీ రంకు మొగుడేటి? ఎవడ్రోరే! దుశ్శాసనుడు నా మీదకు వస్తున్నాడు. వాడి చేతిలో చిరిగిన చీరముక్క రెపరెపలాడుతోంది. మంచి మందు మైకంలో వున్నాడు.. గొడవయ్యేలావుంది. ఈ రాత్రి పోలీసు స్టేషన్ లోనే జాగరం... ఏం చెయ్యడం?....


సిగరెట్ తీసి అగ్గిపుల్ల వెలిగించాను.... వెలుగులో వాడి మొహం చూసి చూడనట్టు చూశాను ఎదురుగా.. దుశ్శాసనుడు నన్ను ఆపాదమస్తకం చూసి కళ్ళు నలుపుకుంటున్నాడు.. గొంతుక సవరించుకున్నాడు.

"దండాలు బాబయ్యా!" అన్నాడు చేతులు జోడించి.

తమకు తెలియందేటుంటది. దాన్నొగ్గేయండి బాబయ్యా! దాన్సంగతి మీకు తెల్దండి.. ప్రాధేయపడుతున్నాడు.

గొంతుక సవరించుకోబోయాను..

దుశ్శాసనుడు నా చెయ్యిపట్టుకున్నాడు. "తమరు సిటం ఇటుండి" అన్నాడు.



18-2-78 న స్వగ్రహంలో షష్టిపూర్తి మహోత్సవాన్ని జరుపుకున్న కవి సమ్రాట్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి

నాగుప్పెట్లో కాగితం రెపరెపలాడింది తేరుకొనేలోగా వాడు ఊగుతూ పడుతూ లేస్తూ గబగబా వెనక్కి తిరిగిపోతున్నాడు.

"రచ్చించారు బాబయ్యా" అంటూ మరో దిక్కుగా తుర్రుమంది అది.

అగ్గిపుల్ల వెలిగించి చూశాను. నమ్మశక్యం కాలేదు. నా గుప్పిట్లో పది రూపాయల కాగితం నలిగిపోయి వుంది.

అంతా అయోమయంగా వుంది. ఇహ ఇక్కడ మరో క్షణం వుంటే ఇంకేమవుతుందో అన్న బితుకు.

ఆటోను కేకేశాను. ఠర్! మంటూ వచ్చింది చిన్న వాల్తేర్! అన్నాను. రైట్ సార్ అన్నాడు....

"...ఇంకొల్లెందుకవుతారు... పోలీసు బాబే! ఆ కాకీపేంటు సూడ్నేదేటి? కేసు గురించి ఇందాకల కాడ్నించి ఆ చీకట్లో పొంచి వున్నాడు....

బర్ మంటూ కదిలిన ఆటో శబ్దంలో లీలగా ఆ ముక్కలు వినిపించాయి. ★

